వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 21-05-2026

# భద్రాద్రి హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో...

- నిరుపేద బాలుడి వైద్యానికి(లివర్ ఇన్ఫెక్షన్) ముందుకు వచ్చిన భద్రాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులు..
- బి టి పి ఎస్ CE బిచ్చన్న గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



4



# కొండాపూర్ లో కోకోల్లాలుగా అక్రమ కట్టడాలు

హైదరాబాద్ కి హాట్ సిటీగా పేరొందిన కొండాపూర్ లో అక్రమ కట్టడాలు కోకొల్లాలుగా జరుగుతున్నాయి శేర్లింగంపల్లి జోనల్ పరిధిలో సాగుతున్న అనైతిక వ్యవహారాలకు టౌన్ ప్లానింగ్ అధికారులే సాక్ష్యం వారి కళ్ళముందే అనుమతులు లేకుండా శ్రీరామ్ నగర్ లో ఆకాశాన్ని అంటుతున్న బహుళ అంతస్తులు భవనాలు భారీ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు వెళ్లి ఆపిన దాఖలాలు అంతేకాదు నిర్మాణదారుల వద్ద ఒక్కో భవనానికి ఒక్కో రేట్ చొప్పున భారీ స్థాయిలో వసూలు చేసి నిశ్శబ్దంగా ఉన్నారని ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి కంచె చేనును మేసిన చందాగా ప్రభుత్వ అధికారులే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నత స్థాయి అధికారులు అవినీతి అధికారులపై వేటు వేయకపోవడం వల్ల రోజు రోజుకి అవినీతి అక్రమాలు తారస్థాయికి చేరుతున్నాయి.

- ఆకాశాన్నంటుతున్న బహుళ అంతస్తుల భవనాలు
- అనుమతులు లేకుండా భారీ షెడ్ల నిర్మాణాలు
- రెసిడెన్షియల్ పర్మిషన్లతో కమర్షియల్ కట్టడాలు
- శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమాలు
- శ్రీరామ్ నగర్ లో జోరుగా సాగుతున్న అనుమతులు లేని నిర్మాణాలు

2

## మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

- ఒక్కో భవనానికి ఒక్కో రేటు వసూలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు





డీడీ9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్

# అశ్వరావుపేటలో మెడికల్ షాపుల బంద్ వందశాతం విజయవంతం

- ఒకటి రెండు చోట్ల మినహా స్వచ్ఛందంగా మూసివేత
- అశ్వరావుపేటలో మెడిప్లస్ నిర్వాహకుడి మొండి వైఖరి.అసోసియేషన్ నాయకులతో వాగ్వాదం.. గందరగోళం



3

# "పస్రా "ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరేనా..?

- మంత్రి సీతక్క చొరవతో పస్రా గ్రామానికి ఆధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి
- వ్యాపార, భక్తి, రవాణా కేంద్రంగా ఎదిగిన పస్రా
- యాభై కి పైగా గ్రామాల ప్రజల నిత్య రాకపోకలు.. బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు
- మేడారం భక్తుల ప్రయాణాలకు కీలక మార్గంగా పస్రా

4






హైదరాబాద్ కి హాట్ సిటీగా పేరొందిన కొండాపూర్ లో అక్రమ కట్టడాలు కోకొల్లాలుగా జరుగుతున్నాయి శేర్లింగంపల్లి జోనల్ పరిధిలో సాగుతున్న అనైతిక వ్యవహారాలకు టౌన్ ప్లానింగ్ అధికారులే సాక్ష్యం వారి కళ్ళముందే అనుమతులు లేకుండా శ్రీరామ్ నగర్ లో ఆకాశాన్ని అంటుతున్న బహుళ అంతస్తులు భవనాలు భారీ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు వెళ్లి ఆపిన దాఖలాలు అంతేకాదు నిర్మాణదారుల వద్ద ఒక్కో భవనానికి ఒక్కో రేట్ చొప్పున భారీ స్థాయిలో వసూలు చేసి నిశ్శబ్దంగా ఉన్నారని ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి కంచె చేనును మేసిన చందాగా ప్రభుత్వ అధికారులే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నత స్థాయి అధికారులు అవినీతి అధికారులపై వేటు వేయకపోవడం వల్ల రోజు రోజుకి అవినీతి అక్రమాలు తారస్థాయికి చేరుతున్నాయి

# కొండాపూర్ లో కోకోల్లాలుగా అక్రమ కట్టడాలు

## మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

- ఆకాశాన్నంటుతున్న బహుళ అంతస్తుల భవనాలు
- అనుమతులు లేకుండా భారీ షెడ్ల నిర్మాణాలు
- రెసిడెన్షియల్ పర్మిషన్లతో కమర్షియల్ కట్టడాలు
- శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమాలు
- శ్రీరామ్ నగర్ లో జోరుగా సాగుతున్న అనుమతులు లేని నిర్మాణాలు

2

- ఒక్కో భవనానికి ఒక్కో రేటు వసూలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు





**డీడీ9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్**

శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న కొండాపూర్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణ దారుల భరితెగింపు, అవినీతి అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా పక్కనపెట్టి బహుళ అంతస్తుల భవనాలు, భారీ షెడ్లు నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. రెసిడెన్షియల్ పర్మిషన్లు తీసుకుని కమర్షియల్ కట్టడాలు నిర్మించడం, 2+1 అనుమతులతో ఆరు అంతస్తుల వరకు భవనాలు కట్టడం, అసలు అనుమతులే లేకుండా భారీ షెడ్లు నిర్మించడం వంటి ఘటనలు బహిరంగంగానే జరుగుతున్నా పట్టించుకునే వారే లేకపోవడం గమనార్హం . ప్రధాన రహదారుల వెంట అక్రమ నిర్మాణాలు సాగుతున్నప్పటికీ మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పట్ల వారిపై వచ్చిన ఆరోపణలకు బలం చేకూరుతుంది . నిర్మాణదారులతో కుమ్మక్కైన కొంతమంది అవినీతి అధికారులు అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నోటీసులు ఇచ్చినట్టే చేసి తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకుంటున్నారనె విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి . చిన్నపాటి నిర్మాణాలపై వెంటనే స్పందించే అధికారులు, భారీ కమర్షియల్ భవనాలు మరియు బహుళ అంతస్తుల అక్రమ కట్టడాల విషయంలో మాత్రం మౌనం పాటించడం వెనుక భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి కొండా పూ ర్ లోని రాజరాజేశ్వరి కాలనీ, పోలీస్ కాలనీ రోడ్, పార్క్ అవెన్యూ కాలనీ, శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. గోదావరి మెస్ వెళ్లే రహదారి ప్రారంభంలో కుడి వైపున ఆకుపచ్చ బట్ట కట్టి నిర్మిస్తున్న భారీ భవనం ఆరు అంతస్తులకు పైగా నిర్మాణం కొనసాగుతుంది . నవ్య జ్యువెల్ సమీపంలో, శ్రీ దత్త నిలయం పక్కన, పార్క్ అవెన్యూ కాలనీ ఎదురుగా, ఆరంభం హోటల్ పక్కన, ఫిట్నెస్ స్టూడియో పక్కన కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి ఇలా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా, మంజూరైన ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను వెంటనే నిలిపివేయాలని, అక్రమ నిర్మాణదారులపై కేసులు నమోదు చేయాలని,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్వయంగా ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ కట్టడాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ప్రాంతీయులు విజ్ఞప్తి చేస్తున్నారు.









DD9 Vaartha
గురువారం
21-05-2026



# CMRF చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.మే 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన రూ.12 లక్షల విలువైన చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

లబ్ధిదారులు సీఎం సహాయ నిధి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.మే 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని గాంధీ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన పాండ్ర వరలక్ష్మి గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ఇప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవ రావు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఇప్పల సింగారం ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ దొబ్బల వెంకటప్పయ్య, ఎస్. గణేష్ రెడ్డి, బానోతు లక్ష్మణ్ జిల్లా ఎగ్జిక్యూటివ్, తిరుమలేష్, కూచిపూడి బాబు, జిల్లా ముఖ్య నాయకులు, ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించినరామగుండం సి ఐ

- **సర్కిల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది.**

**డిడి9వార్త / రామగుండం మే 21:**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణం లోని మజీద్ టర్నింగ్ చౌరస్తా ప్రధాన కూడలి వద్ద శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ మాట్లాడుతూ ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు,పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టడం జరుగుతుందని,.అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై కృష్ణ కుమార్, వారి పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలనువివరించారు.ప్రజల భద్రత కోసం, నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణ కుమార్ కోరారు. రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణ కుమార్,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటేష్,నార్కోటిక్ టీం,డాగ్ స్క్వాడ్ సిబ్బంది, స్థానికపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో మెడికల్ షాపుల బంద్ వందశాతం విజయవంతం

- **ఒకటి రెండు చోట్ల మినహా స్వచ్ఛందంగా మూసివేత**
- **అశ్వరావుపేటలో మెడిప్లస్ నిర్వాహకుడి మొండి వైఖరి.**
- **అసోసియేషన్ నాయకులతో వాగ్వాదం.. గందరగోళం**




**అశ్వరావుపేట: మే 20 (డి డి9 వార్త)**

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అశ్వరావుపేట డివిజన్ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల బంద్ నియోజకవర్గ వ్యాప్తంగా వందశాతం విజయవంతమైంది. అసోసియేషన్ ఐక్యతను చాటుతూ డివిజన్ పరిధిలోని అశ్వరావుపేట, దమ్మపేట మండల కేంద్రాల్లో ఉదయం నుంచే మెడికల్ దుకాణాల నిర్వాహకులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. చిన్న, పెద్ద మందుల షాపులతో పాటు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు, ఆసుపత్రుల అనుబంధ ఫార్మసీలు సైతం వ్యాపారాలను నిలిపివేసి బంద్‌కు మద్దతు తెలిపారు.

**భద్రాచలం రోడ్డులో ఉద్రిక్తత..**

డివిజన్ వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా సాగుతున్నప్పటికీ, అశ్వరావుపేటలోని భద్రాచలం రోడ్డులో గల మెడిప్లస్ మెడికల్ షాప్ నిర్వాహకుడు బంద్‌లో పాల్గొనేందుకు నిరాకరించారు. బుధవారం ఉదయం ఆయన యథావిధిగా దుకాణాన్ని తెరవడంతో సమాచారం అందుకున్న అసోసియేషన్ నాయకులు అక్కడికి చేరుకున్నారు. డివిజన్ పరిధిలోని మిగిలిన 50 షాపుల వారు అసోసియేషన్ పిలుపును గౌరవించి బంద్ పాటిస్తుంటే, నువ్వు ఒక్కడివి ఎలా నడుపుతావని నాయకులు సదరు నిర్వాహకుడిని ప్రశ్నించారు.

దీనికి ఆయన స్పందిస్తూ.. "నా ఇష్టం, నేను బంద్ చేయను" అని కరాకండిగా చెప్పడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో అసోసియేషన్ ప్రతినిధులకు, నిర్వాహకుడికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, కొంతసమయం పాటు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లోనూ తన మెడికల్ షాపును మూసివేసే ప్రసక్తే లేదని ఆయన మొండికేయడంతో అసోసియేషన్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**రోగులకు తప్పిన ఇబ్బందులు**

అసోసియేషన్ ముందుస్తుగా ఇచ్చిన పిలుపు మేరకు ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు ఇన్‌పేషెంట్ల కొరకు అత్యవసర మందులను మంగళవారమే సిద్ధం చేసుకోవడంతో రోగులకు పెద్దగా ఇబ్బందులు తలెత్తలేదు. ఫార్మసీ రంగ ప్రయోజనాల కోసం పిలుపునిచ్చిన ఈ బంద్‌ను విజయవంతం చేసినందుకు, తమకు సహకరించిన డాక్టర్లకు, ఆసుపత్రి యాజమాన్యాలకు, ఫార్మసీ నిర్వాహకులకు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొణిజర్ల. ఉమామహేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలు క్రమిస్ట్ డ్రగ్గిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

- **లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందిస్తాం**
- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ మే 20 డిడి 9 వార్త**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.సర్కిల్ పరిధి జాగిర్ 122వ డివిజన్ పరిధిలోని పలువురు బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుడ్డు కిరణ్‌కు రూ.60 వేల చెక్కు,ఇందిరమ్మ కాలనీకి చెందిన మాన్య నాయక్‌కు రూ.60 వేల చెక్కు,లక్ష్మణ్ నాయక్‌కు రూ.29 వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన సేవా కార్యక్రమమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్,నాయకులు గోకరి సురేష్‌గౌడ్,చేగురి రాజు,గోపాల్ నాయక్,గోపాల్ స్వామి నాయక్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# "పస్రా "ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరేనా..?








- **మంత్రి సీతక్క చొరవతో పస్రా గ్రామానికి ఆధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి**
- **వ్యాపార, భక్తి, రవాణా కేంద్రంగా ఎదిగిన పస్రా**
- **యాభై కి పైగా గ్రామాల ప్రజల నిత్య రాకపోకలు.. బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు**
- **మేడారం భక్తుల ప్రయాణాలకు కీలక మార్గంగా పస్రా**

**గోవిందరావుపేట, మే 20 (డి డి 9 వార్త)**

మండలంలోని "పస్రా" గ్రామానికి సమగ్ర బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్కను స్థానిక ప్రజలు, వ్యాపారులు, భక్తులు వినయపూర్వకంగా కోరుతున్నారు. రోజురోజుకు వ్యాపార, రవాణా, భక్తి కేంద్రంగా ప్రాధాన్యత పెరుగుతున్న "పస్రా" గ్రామంలో సరైన బస్టాండ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు యాభై కి పైగా గ్రామాలకు పస్రా ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. పరిసర గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులు, వ్యవసాయ అవసరాలు, వ్యాపార కార్యకలాపాల కోసం ప్రతిరోజూ పస్రాకు చేరుకుంటున్నారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం "మేడారం సమ్మక్కసారలమ్మ "దేవస్థానానికి వెళ్లే భక్తులకు కూడా పస్రా ప్రధాన ప్రయాణ మార్గంగా ఉండటంతో నిత్యం భారీగా రాకపోకలు కొనసాగుతున్నాయి. అయితే ఇంతటి ప్రాధాన్యత కలిగిన గ్రామంలో బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఎండలోనూ, వానలోనూ రోడ్లపైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తాగునీరు, విశ్రాంతి ప్రదేశం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక వసతులు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని పస్రా గ్రామానికి ఆధునిక సదుపాయాలతో కూడిన బస్టాండ్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఏర్పాటుతో పస్రా గ్రామ "అభివృద్ధికి "కొత్త దిశ లభించడమే కాకుండా, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.

**ప్రయాణికుల కోసం పసరలో బస్టాండ్ నిర్మించాలి.**

సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి.

మారుమూల ప్రాంతాలకు కేంద్రంగా ఉన్న పసర గ్రామంలో వెంటనే బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ,- ఏటూరు నాగారం జాతీయ రహదారిపై ఉండటంతో నిత్యం భారీగా రాకపోకలు సాగుతున్నప్పటికీ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు ఎండా-వానలో రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ నిర్మించి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**మంత్రి సీతక్క స్పందించి ప్రజల కల నెరవేర్చాలి.**

కంచర్ల కృష్ణ ప్రసాద్ (పసర గ్రామం)

పసర గ్రామం దాదాపు యాభై గ్రామాలకు కేంద్రంగా ఉండి ప్రజల రాకపోకలకు ముఖ్యమైన ప్రాంతంగా మారింది. కానీ ఇప్పటికీ బస్టాండ్ లేక మహిళలు, విద్యార్థులు, వృద్ధులు ఎండలోనూ వర్షంలోనూ రోడ్లపైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రజలు ఎన్నాళ్లుగానో బస్టాండ్ కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని పసర ప్రజల కలను నెరవేర్చాలని, వెంటనే బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భద్రాద్రి హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో...

- **నిరుపేద బాలుడి వైద్యానికి(లివర్ ఇన్ఫెక్షన్) ముందుకు వచ్చిన భద్రాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులు..**
- **బి టి పి ఎస్ CE బిచ్చన్న గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత.**

**మణుగూరు.మే 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పట్టణ శివారు గ్రామమైన కళ్యాణపురం గ్రామంలో

కూలినాలి చేసుకొని చాలీచాలని డబ్బులతో బతుకును వెల్లదీస్తున్న బీద కుటుంబం లొ జన్మించిన

ఎనిమిది నెలల పసికందు అయిన ఆశ్రయ్ అనే పసివాలుడి లివర్ తీవ్రమైన ఇన్ఫెక్షన్ బారిన పడి చాలా భాగం డ్యామేజ్ అయింది. పసి బాలుడి లివర్ లో ఇన్ఫెక్షన్ సోకిన భాగాన్ని అత్యవసరంగా తొలగించాలంటే చాలా ఖర్చుతో కూడుకొన్న వైద్యసౌకర్యం అత్యవసరం.అంతటి

ఖరీదు అయిన వైద్యాన్ని చేయించే స్తోమత ఆ కుటుంబానికి లేదు అనే విషయం తెలుసుకొని మణుగూరు కి చెందిన సమాజ సేవలో ముందుండే

గూడూరు కృష్ణారెడ్డి

(బస్టాండ్ స్వీట్ షాప్) గారు ఆ నిరుపేద కుటుంబ సభ్యులను వెంటబెట్టుకుని

భద్రాద్రి పవర్ ప్లాంట్

చీఫ్ ఇంజనీర్

బిచ్చన్న గారిని కలవడం జరిగింది. గౌరవ చీఫ్ ఇంజనీర్ శ్రీ బిచ్చన్న గారి ఆదేశాలతో

మానవత్వ సమాజ హిత కార్యక్రమాలలొ ఎల్లప్పుడూ ముందుండే భద్రాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులు

వారు స్తాపించుకొన్న

"భద్రాద్రి హెల్పింగ్ హాండ్స్ సమాజ సేవ సమితి" చారిటి (ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) సంస్థ తరుపున 90,000 అక్షరాల తొంబై వేల రూపాయల విరాళాలను

భద్రాద్రి పవర్ ప్లాంట్

చీఫ్ ఇంజనీర్ శ్రీ బిచ్చన్న గారి చేతుల మీదుగా బుధవారం నాడు బిటిపిఎస్ లోని అడ్మిన్ కార్యాలయంలో

అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు,అన్ని అసోసియేషన్ నాయకులు,మరియు భద్రాద్రి పవర్ ప్లాంట్ అన్ని తరగతులకి చెందిన అందరు ఉద్యోగుల సమక్షంలో

పసి బాలుడి తల్లి తండ్రులకి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో "భద్రాద్రి హెల్పింగ్ హ్యాండ్స్" కమిటీ సభ్యులు మురలీకృష్ణ S E/ADM, శ్రీమతి రమా మేడం (కెమిస్ట్), శ్రీనివాసరెడ్డి (ADE), అరీఫ్ అహ్మద్ (JAO) తదితరులు పాల్గొన్నారు.






# రామగిరిలో విద్యుత్ కోతలతో ప్రజల అవస్థలు

- **వెంటనే సమస్య పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవు : బీజేపీ నాయకుల హెచ్చరిక**

**పెద్దపల్లి బ్యూరో, మే 20 (డిడి9 వార్త):**

రామగిరి మండలంలో తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో గంటల తరబడి కరెంటు పోతుండటంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరా ఎప్పుడు పునరుద్ధరించబడుతుందో కూడా అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. మండుతున్న ఎండల్లో విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

విద్యుత్ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే విద్యుత్ సరఫరాను స్థిరీకరించి, కరెంటు అంతరాయాలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, ఆసం తిరుపతి, వరంకుషా శ్రీనివాసాచారి, దొంతుల సురేష్, గుండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో స్వచ్ఛతా డ్రైవ్

**పెద్దపల్లి బ్యూరో, మే 20 (డిడి9 వార్త):**

పరిశుభ్రమైన సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో రామగుండంలోని దీప్తి మహిళా సమితి సభ్యులు స్వచ్ఛతా డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిసరాలను శుభ్రపరుస్తూ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఈరోజు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిశుభ్రతను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి రోజు అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. స్వచ్ఛతతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

దీప్తి మహిళా సమితి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని టౌన్‌షిప్‌లోని పలు ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తను సరైన విధంగా పారవేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజ మార్పులో మహిళల పాత్ర ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

స్వచ్ఛ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యుల సమిష్టి కృషి, సేవాభావం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఎన్టీపీసీ రామగుండం పరిశుభ్రమైన, సుస్థిరమైన టౌన్‌షిప్ నిర్మాణానికి కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

- మండల కేంద్రంలో (నేడు) రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం



**గోవిందరావుపేట, మే 20(డి డి 9 వార్త)**

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం (నేడు)ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ తెలిపారు. మంత్రి సీతక్క, ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ఉదయం 8,గంటలకు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## దుమ్ముగూడెం మండలంలో మెడికల్ షాపుల బంద్

- వందశాతం విజయవంతం



**మే 20 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ము గూడెం మండలంలో బుధవారం భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు మండలంలో ఉన్న అన్ని మెడికల్ షాపులు బంద్ పాటించాయి. ఆన్లైన్ లో మందుల విక్రయాలు ఈ ఫార్మసీ ని రద్దు చేయాలని ఉద్దేశంతో స్వచ్ఛందంగా మందుల దుకాణ యాజమానులు ఉదయం నుండి సాయంత్రం వరకు బందులో పాల్గొన్నారు



## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా టీం తారక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**భద్రాచలం , మే 20 , డిడి9 వార్త**

భద్రాచలంలో చర్ల రోడ్డు లోని కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు టీం తారక్ భద్రాచలం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి కిరణ్, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి, నిరుపేద 20 కుటుంబాలకు రూ.20 వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా కార్యదర్శి ఎస్. కె అజీమ్, టీం తారక్ గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఆ తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయని ఎన్టీఆర్ అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మా అభిమాన నాయకుడు ఎన్టీఆర్ తప్పకుండా సీఎం అవుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచినేని అనిల్, రజాక్, అడ్వకేట్ మోహన్ కృష్ణ , తీగల అరవింద్, హీరో షోరూం దుర్గ , ముక్కరభోయిన సత్య సాయి శ్రీనివాస్, రెడ్డిపాలెం కిరణ్, సిహెచ్ రాంబాబు టీం తారక్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్ద్ర నక్షత్రం సందర్భంగా రామానుజాచార్యులకు ఘన తిరుమంజన సేవ

- ముచ్చింతల్ శ్రీరామనగరంలో వైభవంగా పూజా కార్యక్రమాలు
- త్రిదండి చిన్న జీయర్ స్వామివారి దివ్య హస్తాలతో అభిషేక సేవలు



**రాజేంద్రనగర్ మే 21 డిడి 9 వార్త**

ఆర్ద్ర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ముచ్చింతల్ శ్రీరామ నగరంలోని భగవద్ రామానుజాచార్య స్వామివారికి ఘనంగా తిరుమంజన సేవలు నిర్వహించారు. పరమపూజ్య త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి పర్యవేక్షణలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

రామానుజాచార్యుల జన్మ నక్షత్రమైన ఆర్ద్ర నక్షత్రానికి విశిష్టమైన ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో,సువర్ణమయ రామానుజ విగ్రహానికి పసుపు,చందనం,సుగంధ ద్రవ్యాలు,పవిత్ర జలాలతో వేద మంత్రోచ్ఛారణల నడుమ మంగళకరంగా అభిషేకం నిర్వహించారు.ఈ సేవలను చిన్న జీయర్ స్వామివారు స్వయంగా నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామివారు భక్తులను ఆశీర్వదిస్తూ రామానుజాచార్యులు చూపిన భక్తి,సమానత్వ మార్గాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు.సమతా మూర్తిగా ప్రపంచానికి మార్గదర్శకులైన రామానుజాచార్యుల బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆర్ఎఫ్సీఎల్ అక్రమాలపై మహేందర్ గౌడ్ ఫైర్

- ఆర్ఎఫ్సీఎల్లో కార్మిక దోపిడీ – అక్రమ టెండర్ల స్కామ్పై త్వరలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు
- తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తాం



**పెద్దపల్లి బ్యూరో, మే 20 (డిడి9 వార్త):**

ఆర్ఎఫ్సీఎల్ కంపెనీలో కార్మికుల దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎన్హెచ్ఆర్సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తున్నారని, ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మేనేజ్మెంట్ ఎలాంటి స్పందన చూపడం లేదని విమర్శించారు.

కంపెనీలోని డ్రమ్ములు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్స్, కంట్రోల్ వాల్వ్స్, పైపులు, కేబుల్స్, నట్బోల్ట్స్ వంటి వస్తువులను ఎలాంటి అధికారిక టెండర్లు పిలవకుండా అక్రమ టెండర్ల ద్వారా ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అన్ని విభాగాల అధికారుల సహకారం ఉందని తెలిపారు. వీటికి సంబంధించిన ఎలాంటి టెండర్ వివరాలు ఆన్లైన్లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.

స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్స్ట్రుమెంటేషన్, హెచ్ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ భారీ స్కామ్ కొనసాగుతోందని పేర్కొన్నారు.

గత మూడు సంవత్సరాలుగా ఆర్టీఐ ద్వారా సమాచారం కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాటవేస్తున్నారని ఆరోపించారు. అక్రమాలను కప్పిపుచ్చేందుకే ఇలా చేస్తున్నారని విమర్శించారు. అయితే ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

ఈ అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని, ఆర్ఎఫ్సీఎల్లో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు.

తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచిపెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని, చివరి వరకు పోరాడి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాద ఘటనలో గాయాలపాలైన సింగరేణి కార్మికుడి వైద్య సేవలో స్పందించిన నాయకుడి సేవల పట్ల కార్మికుల ప్రశంసలు..

- సోషల్ మీడియా లో వచ్చిన ఫోటో ఆధారంగా గుర్తు పట్టి మణుగూరు సింగరేణి కార్మికుడు అని గుర్తించిన నాగెల్లి..
- వైద్యులతో మాట్లాడి సింగరేణి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలకు తోడ్పాటు అందించిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.





**మణుగూరు.మే 20 (డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 పవర్ సెక్షన్ నందు విధులు నిర్వహిస్తున్న కొండపల్లి శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్ మంగళ వారం నాడు అశ్వాపురం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో 108 ద్వారా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హుటాహుటిన రాత్రి 11 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ వైద్యులతో మాట్లాడి గాయాలైన కార్మికుడిని స్థానిక సింగరేణి వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలు కార్మికుడిని అడిగి తెలుసుకోగా యం. వి. టి. సి క్లాస్ ముగించుకొని ద్విచక్ర వాహనం పై తన స్వస్థలం ఇల్లందు ఏరియాకు వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం తగలడం వల్ల అదుపు తప్పి కింద పడిపోయి స్పృహ తప్పినట్టు ఆయన తెలిపారు. కార్మికుడి ఆరోగ్య పరిస్థితి పై నైట్ డ్యూటీ డాక్టర్ సౌజన్యను అడిగి తెలుసుకోగా ఇంటర్నల్ గా తలకి గాయం కావడం జరిగిందని మోచేతికి,గూడకి, కాలుకి గాయాలు అయినట్టు వైద్యురాలు తెలిపినట్టు అయన చెప్పారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించాలని కోరగా ప్రత్యేక అంబులెన్స్ ఇచ్చి ఆయనను కొత్తగూడెం సింగరేణి వైద్యశాలకు తరలించారు. బుదవారం ఉదయం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి పై కొత్తగూడెం వైద్యులతో ఆయన మాట్లాడగా, పెద్దగా ప్రమాదం లేదని బుదవారం హాస్పిటల్ నుంచి డిస్చార్జ్ అయి ఇంటికి వెళ్లినట్టు వైద్యులు చెప్పారని ఆయన తెలిపారు. రాత్రి సమయంలో సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తి గా వచ్చిన ఫోటో ను సింగరేణి కార్మికుడు అని గుర్తించి అర్ధరాత్రి సమయంలో స్పందించి సకాలంలో చికిత్స అందించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఏరియా కార్మిక వర్గానికి ఆపదలో నిస్వార్థ సేవలు అందిస్తున్న ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు సేవల పట్ల ఏరియా కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీల సహకారం అవసరం..

- **బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ IAS..**



**మణుగూరు.మే 20 (డి డి 9వార్త)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ IAS కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ లెవెల్ ఏజెంట్ల (BLA) జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు.

జూన్ 2026 నుంచి బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, జూలై 24లోపు ఫారాల సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని చెప్పారు.ఫారం6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం 8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, 1950 హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు.రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అంకిత్ IAS తెలిపారు.

# యువత వ్యాపార రంగంలో ముందుకు సాగాలి!!

- **సమాజానికి ఉపాధి ద్వారాలు తెరవాలి**
- **వ్యాపార ప్రేరణతో ఆర్థికంగా స్థిరపడాలి**
- **కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల, శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ ఫోర్స్ అధినేత, పద్మావతి కాలనీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల**



**పెద్దపల్లి బ్యూరో, మే 20 (డిడి9 వార్త):**

గోదావరిఖని మార్కండేయ కాలనీలో స్థాపించిన దసరా దావత్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్, శ్రీజ ఇంట్రా సెక్యూరిటీ ఫోర్స్ అధినేత, పద్మావతి కాలనీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., యువత వ్యాపార రంగంలో రాణించి సొంత కాళ్లపై నిలబడాలని, నలుగురికి ఉపాధి మార్గాలు చూపించాలని సూచించారు. రెస్టారెంట్ నిర్వాహకులు పుల్గం కిరణ్, తోట ప్రవీణ్‌లను అభినందించిన డాక్టర్ రవికుమార్ నాగండ్ల, వ్యాపారాలు మాత్రమే సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని, యువతలో సృజనాత్మక ఆలోచనలు, ధైర్యం, కఠిన ప్రయత్నాలు ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని ఉత్తేజపరిచారు. ప్రతి యువకుడు వ్యాపారవేత్తగా మారితే నిరుద్యోగం తగ్గి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త వ్యాపారం దీర్ఘకాలం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం, నాగండ్ల ప్రోత్సాహపు శుభాకాంక్షలు రెస్టారెంట్ నిర్వాహకులకు ప్రేరణగా నిలిచింది.

## రాజకీయ పార్టీలు బీఎల్ఏలను

# త్వరతిగతిన నియమించాలి

- **భద్రాచలం నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట**



**భద్రాచలం, మే 20 డిడి9 వార్త**

భద్రాచలం నియోజకవర్గంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(సర్) ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ ప్రజాప్రతినిధులు బిఎల్ఏలను త్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి మృణాల్ శ్రేష్ట అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో భద్రాచలం నియోజకవర్గంలోని 179 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఈ నెల 15 నుంచి 22 వరకు ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రారంభమైందని, 24 నుంచి బీఎల్‌వోలు, బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి పారాలను పంపిణీ చేయడానికి వెళుతున్నందున సంబంధిత రాజకీయ ప్రజాప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు, బిఎల్‌వో, బి ఎల్ ఎ ల పేరు, మొబైల్ నెంబర్, పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని, బి ఎల్ ఓ, బిఎల్ఎలు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. ఫారం6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ 24 నుండి జూలై 25 వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్మరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తహసీల్దారు అశోక్ కుమార్, ఎలక్షన్ డిటి వినయశీల పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటుసారాయి పట్టివేత

**భద్రాచలం, మే 20 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో బుధవారం ఖమ్మం ఎన్‌ఫోర్సుమెంటు సీఐ సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా 20 లీటర్ల నాటు సారాతో పట్టుకున్నారు. అలాగే పట్టుబడిన నలుగురుపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం భద్రాచలం ఎక్సైజు పోలీసులకు అప్పగించారు.





# పరామర్శించిన బిజెపి నాయకులు

**కన్నయ్యగూడెం మే 20(డీడీ 9వార్త)**

కన్నాయిగూడెం మండలంలో గల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల గోదావరి నీటిలో మునిగి మరణించిన బొమ్మరాజు నవీన్ యాదవ్ దిశ కర్మలకు బిజెపి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పరామర్శించడం జరిగింది.బొమ్మరాజు నవీన్ అకాల మరణం తో బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. కార్యక్రమనికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్ నాయక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భర్తపురం నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ జిల్లా సీనియర్ నాయకులు పల్లా బుచ్చయ్య జిల్లా కమిటీ సభ్యులు ఆకుల సత్యం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట మధుకర్ మండల వైస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీను మండల కార్యదర్శి తునికి శంకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాప శ్రీనివాస్ ఆనుకారి సత్యం లక్ష్మీపురం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి సుమన్,తుపాకులగూడెం బూత్ కమిటీ అధ్యక్షుడు ఆలం రాంబాబు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది



# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

**భద్రాచలం , మే 20 , డిడి9 వార్త**

గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరల పెంపుకు హద్దు లేకుండా పోయిందని, దీంతో దేశంలో సగటు మనిషి నిత్యవసర సరుకులు కొనలేకపోతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి విమర్శించారు. పెరిగిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం పెట్రో ఉత్పత్తుల ధరలను వరుసగా పెంచుతుండటం పట్ల రూపాయి విలువ పోడిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక వైపు ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితులు దిగజారుతుండంతో ఆ ప్రభావం మనం డాలర్ల రూపంలో కొనుగోలు చేసే బంగారం, వెండి ధరలు పెరుగుతుండటంతో రూపాయి విలువ వందేళ్ల కనిష్ఠస్థాయికి పడిపోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైందన్నారు. ప్రజలు ఇప్పటికైనా బిజెపి దొంగ నీతి అర్థం చేసుకోవాలని కోరారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధరలు పెరగడంతో హోటల్లో అల్పాహారాలు భోజనం ధరలు అమాంతం పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, 20వ వార్డు నెంబర్ అనసూయ, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి పాల్గొన్నారు.



## టీయూడబ్లూజే(ఐజేయు)ములుగు జిల్లా సహాయ కార్యదర్శిగా సునార్కని శ్యామ్, ఈసీ మెంబరుగా సునార్కని మల్లేష్

- **కన్నాయిగూడెం ఐజేయూ యూనియన్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపిన శ్యామ్,మల్లేష్**

**కన్నాయిగూడెం,మే20(డిడి 9 వార్త) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) ములుగు జిల్లా కమిటీని రాష్ట్ర ఐజేయూ యూనియన్ ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఐజేయూ జిల్లా మహాసభల సందర్భంగా నూతన కమిటీ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు అందులో భాగంగా కన్నాయిగూడెంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని శ్యామ్ ని ములుగు జిల్లా సహాయ కార్యదర్శిగా,అదే గ్రామానికి చెందిన సునార్కని మల్లేష్ ని ఈసీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం ఐజేయూ యూనియన్ నుంచి ములుగు జిల్లాలో కొత్తగా నియమితులైనా సునార్కని శ్యామ్ కి, సునార్కని మల్లేష్ కి బుధవారం రోజు కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో

పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సునార్కని శ్యామ్ మాట్లాడుతూ జర్నలిజంలో మన విలువలు కాపాడుకుంటూ కలిసికట్టుగా ఉంటూ ఐజేయూ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు తన వంతు కృషి చేయాలన్నారు

నూతనంగా ఎన్నికైన యూనియన్ సభ్యులకు సునార్కని శ్యామ్ కి సునార్కని మల్లేష్ కి జిల్లా నాయకులు,మండల నాయకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగం దుర్గారావు, కొయ్యల మహేష్,వాసంపల్లి మధుకర్, కావిరి చిరంజీవి,గడ్డం రాజబాబు,వాసంపల్లి రమేష్,ఆకుల నారాయణ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా టీఆర్ఎస్ జెండా పండుగకు జిల్లా ఇంచార్జిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ నియామకం

- **నిజామాబాద్ జిల్లా అర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల అదనపు బాధ్యతలు అప్పగింపు**
- **కీలక నిర్ణయం తీసుకున్న కల్వకుంట్ల కవిత**



**మహబూబాబాద్,మే 20,(డిడి9 వార్త)** తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన)పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న వేళ కీలక నియామకాలు చోటుచేసుకుంటున్నాయి. పార్టీ విస్తరణ, కార్యాచరణ బలోపేతం లక్ష్యంగా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించనున్న టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను నియమించారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, ప్రజల్లో ఉన్న అనుబంధం, నాయకత్వ లక్షణాలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.అదే విధంగా నిజామాబాద్ జిల్లా అర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల అదనపు బాధ్యతలను కూడా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌కు అప్పగించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.ఈ సందర్భంగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కోసం కష్టపడి పనిచేస్తానని, కార్యకర్తలతో కలిసి టీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు శ్రీకాంత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## మొరుమూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, పెరుగు పంపిణీ

**వాజేడు మే 20 (డిడి9 వార్త):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు పంచాయతీ పరిధిలోని మురుమూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు 150 మంది కూలీలు నాగుల కుంట చెరువు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సర్పంచ్ మడకం సుభద్ర ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, ఆశా వర్కర్లు జానకి, ముత్తమ్మ, అరుణ పాల్గొని కూలీలకు తాగునీరు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండాకాలంలో పని చేసే కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## యువజన వారోత్సవాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు

**జనగామ మే 20 (డిడి 9వార్త ) బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ నిర్వహిస్తున్న “ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన వారోత్సవాలు జనగామ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో SPR స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ , జనగామ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా యూత్ పార్లమెంట్ మరియు డ్రాయింగ్ పోటీలులో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని కీర్తి. యుక్తికా రాజ్ విజేతగా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు.



ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ కీర్తి వీరేందర్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని కార్యక్రమ నిర్వాహకులు అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

## త్రీఫేస్ కరెంటు సప్లై ని కొనసాగించాలి...

- **పంట చేతికి వచ్చే సమయానికి నీరు అందక పామాయిల్ మొక్కలు ఎండిపోతున్నాయి**
- **అధికారులు దృష్టి సారించకపోతే అన్నదాత పరిస్థితి అగమ్యాగోచారం**
- **విద్యుత్ శాఖ అధికారులకు పామాయిల్ రైతుల విజ్ఞప్తి**

**గోవిందరావుపేట, మే 20 (డి డి 9 వార్త)**

రాత్రి వేళలో త్రీఫేస్ కరెంటు సరఫరా లేకపోవడం వల్ల పామాయిల్ మొక్కలు ఎండవేడికి ఎండిపోతున్నాయని, నీరు అందక పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుందని పామాయిల్ సాగు చేసే రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో పామాయిల్ రైతులు విద్యుత్ శాఖ అధికారులకు నిరంతరం త్రీఫేస్ సరఫరా చేయాలని ములుగు విద్యుశాఖ డిఈ పులుసుం నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. పామాయిల్ సాగు చేసే రైతులు మెట్లు అంతిరెడ్డి సురపనేని వెంకట సురేష్ ఇదినూరి వెంకట పాపిరెడ్డి, అంకం రాజు కొంపెల్లి సమ్మిరెడ్డి రామకృష్ణ మెట్టు రామ్ మల్లారెడ్డి గింజుపల్లి వీర రాఘవులు తదితరులు ములుగు డిఈ నాగేశ్వరరావు



కలిసి తమ సమస్యను వివరించారు గత నాలుగు సంవత్సరాలుగా పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని చేతికి వచ్చే సమయానికి నీరు అందడం లేదని ఎండ తీవ్రత వల్ల చెట్లు కోల్పోవడం లేదని రైతులు వివరించారు సకాలంలో నీరు అందకపోతే పామాయిల్ చెట్లకు మగ గెలలు రావడం వల్ల కోట్లల్లో నష్టం జరుగుతుందని తిరిగి గెల పునరుత్పత్తి కావడానికి నీళ్ల తరబడి సమయం వేచి ఉండాల్సి వస్తుందని వారు వివరించారు రాత్రి వేళలో నిరంతర త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసి రైతులను సమస్య నుండి గట్టెక్కించాలని వారు కోరారు దీంతో సానుకూలంగా స్పందించిన డి నాగేశ్వరరావు రైతులకు మేలు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి!!

- **నలుగురికి ఉపాధి మార్గం చూపించాలి**
- **సమాజ అభివృద్ధికి వ్యాపారాలు కీలకం**

**పెద్దపల్లి బ్యూరో, మే 20 (డిడి9 వార్త):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని దసరా దావత్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై యువత వ్యాపార రంగంలో రాణించాలని, నలుగురికి ఉపాధి మార్గం చూపించాలని పిలుపునిచ్చారు. రెస్టారెంట్ నిర్వాహకులు పుల్గం కిరణ్, తోట ప్రవీణ్ లను అభినందించారు. స్థానిక ప్రజలతో కలసి రెస్టారెంట్ ప్రారంభించిన ఆయన, వ్యాపారాలు సమాజానికి ఉపాధి అవకాశాలు కల్పించే మార్గమని గుర్తుచేశారు. యువతలో సృజనాత్మకత, ధైర్యం, కృషి ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని ప్రోత్సహించారు. రెస్టారెంట్ ప్రారంభం సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, కొత్త వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..., "ప్రతి యువకుడు ఒక వ్యాపారవేత్తగా మారితే సమాజంలో నిరుద్యోగ సమస్య తగ్గుతుంది" అని అన్నారు. ఆయన మాటలు యువతలో



కొత్త ఉత్సాహాన్ని నింపాయి. రెస్టారెంట్ ప్రారంభోత్సవం స్థానికులకు ఒక ప్రత్యేక సందర్భంగా నిలిచింది. వ్యాపార రంగంలో యువతకు మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సాంఘిక, ఆర్థిక ప్రాధాన్యతను ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి కార్పొరేటర్లు బాలసాని తిరుపతి గౌడ్, దాసరి సాంబమూర్తి, దూళికట్ట సతీష్, కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల తిరుపతి, విజయ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

- వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ వారికి లేదు.
- రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో నాల్గవ స్థానంలో పెద్దపల్లి నియోజకవర్గం.
- అక్రమ దందాల గురించి మీకు తెలిసినంత మాకెవ్వరికి తెలియదు.
- మట్టి అమ్ముకునే చరిత్ర మీది.
- పార్టీలకు అతీతంగా పని చేస్తున్నాం.
- నియోజకవర్గంలో పారదర్శకంగా కొనుగోలు ప్రకియ జరుగుతుంది.
- గతంలో రైతన్నల నడ్డి విరిచింది మీరు కాదా.?
- తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన ఘనత మా ప్రభుత్వానిది.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 21:**

పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతన్నల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని వివరించారు. నిన్న మంగళవారం రోజున మనోహర్ రెడ్డి మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉన్నాయని వారి మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని మా ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డి కి లేదని వారి హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదే అని ఆ విషయం రైతులు కూడా ఎక్కడి వెళ్లినా చెబుతారని అన్నారు. రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో పెద్దపల్లి నాలుగోవ స్థానంలో ఉందని గుర్తు చేశారు. మనోహర్ రెడ్డి గారికి తెలిసినంత అక్రమ దందాల గురించి మాకెవ్వరికి తెలియదని వారి ప్రభుత్వ హయంలో ఇసుక మాఫియా మరియు మట్టి అక్రమ దందాలు చేసింది ఎవరో అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సాగు నీరందిచక అరిగోస పెట్టీ అన్నదాతల ఆదాయానికి గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు టేలాండ్ ప్రాంతానికి కూడా సాగునీరు అందించి రైతన్న మొహంలో ఆనందం చూసామని రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో కూడా ఎలాంటి కోతలు లేకుండా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేకున్నప్పటికీ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధులు కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని మనోహర్ రెడ్డి గారు శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు మట్టి అక్రమ దందాలు చేసి వారి విద్యాసంస్థల్లో నిలువ చేసుకున్న విషయం కూడా ప్రజలకు తెలుసని గతంలో పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ గోదాం రేకులు కూడా ఎత్తుకుపోయిన ఘనత మాజీ ఎమ్మెల్యే దే అని ఇలా చెప్పుకుంటూ పోతే మీ లీలలు ఇంతా అంత కావని ఎద్దేవ చేశారు. మీరు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని కేటీఆర్ మరియు హరీష్ రావు ప్రమేయంతో ప్రజా ప్రభుత్వంపై లేని పోనీ ప్రెస్ మీటులు పెట్టీ విమర్శలు చేస్తామంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడక్కడ ఉన్న మీ తాబెదరులతో రైతులను మభ్యపెట్టి కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళాలు చేస్తామంటే సహించేది లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు త్రి చక్ర వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**డిడి9వార్త / రామగుండం మే 21:**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 20 మంది లబ్ధిదారులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు.ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వారి స్వావలంబనకు ఇది ఎంతోఉపయోగపడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతిపెళ్లి ఎల్లయ్య,తాజా, మాజీకార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితమే కేకే కమిటీ

- తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి.



**డిడి9వార్త / పెద్దపల్లి మే 21:**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిర్వహించిన ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఫోరం నిరంతరం పోరాటం సాగించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను రాజకీయ పార్టీలు విస్మరించిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వారిలో చైతన్యం కల్పించే కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 33 జిల్లాల్లో సమావేశాలు, ధర్నాలు, దీక్షలు, పోస్టుకార్డు ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకత్వంతో చర్చించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ వంటి హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చేందుకు కృషి చేశామని చెప్పారు. కమిటీ ఏర్పాటు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని ఆమె కోరారు. కేకే కమిటీని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆయిల్ పామ్ పంట తో రైతుకు రెట్టింపు ఆదాయం- కుక్కల గూడూరు సర్పంచ్ మేడం దేవమ్మ -బాపు

- ఆయిల్ పామ్ మొదటి పంట కోతను వాటి లాభాలు వివరించిన-ఏవో బండి ప్రమోద్ కుమార్.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 21:**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో 202223 సంవత్సరంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని మొదటి పంట కాపు వచ్చిన ఆయిల్ పామ్ తోట గెలలను రైతు బొడ్డు మొగిలి వ్యవసాయ క్షేత్రంలో ఈ మొదటి పంట కోత కోయడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పాలకుర్తి రైతు సోదరులు కూడా ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట వైపు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకోవాలని సూచన చేశారు.ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో 34 ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చనీ దీనికి ప్రభుత్వం గరిష్ట రాయితీ కూడా అందిస్తుందని, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే ఏకైక పంట ఆయిల్ ఫామ్ పంట అని డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ పంట వైపు రైతులు అడుగు వేయాలని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం కల గూడూరులో తొలి పంట కోత, రైతుల ఆనందోత్సవం తొలిపంట కోతను చేపట్టిన రైతును గ్రామ సర్పంచ్ మేడం దేవమ్మ బాపు, ఉప సర్పంచ్ పోతరాజుల సంతోష్ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు సర్పంచ్ మేడం దేవమ్మ బాపు,

ఉప సర్పంచ్ పోతరాజుల సంతోష్ ,పాలకుర్తి అగ్రికల్చర్ ఏవో బండి.ప్రమోద్ కుమార్, ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ ఆఫీసర్ టి. ప్రశాంత్, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


